TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 176   మంగళవారం 18-02-2025   పేజీలు : 06   వేల : 05/-

## కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయండి

### ◆ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 17 :** రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన అర్జీలు, కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని, అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్? ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.

## పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయండి

### - మంత్రి ఉత్తమ్ తో కలిసి చేసిన సమీక్ష లో సీఎం రేవంత్




**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 17 :** రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్? రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు.శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణజలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. టెలిమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు. టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలీమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## అది జరగకపోతే.. మేం బతకడం కష్టమే: జెలెన్స్కి



**కీవ్:** కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఎన్నో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఇరు దేశాల మధ్య యుద్ధానికి ముగింపు రావడం లేదు. అయితే తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా మద్దతు లేకుండా తాము బతకడం కష్టమే అంటూ ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పుతిన్‌ల మధ్య ఫోన్ సంభాషణ జరిగిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఈ యుద్ధన్ని ముగించాలని పుతిన్ భావించడం లేదని అన్నారు. విరామ సమయంలోనూ ఆయన యుద్ధానికి మరింత సంసిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అందుకే అమెరికా తమకు మద్దతు ఇవ్వకపోతే.. తాము జీవించే అవకాశం లేదని స్పష్టం చేశారు. అంతేకాక.. రష్యా కారణంగా యూరోపియన్ దేశాలకు కూడా ముప్పు ఉందని.. త్వరలో రష్యా యూరోప్‌పై దాడి చేసే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి యూరప్ దేశాలు ఇప్పటికైనా మేల్కోని తమ సైన్యాన్ని సిద్ధం చేసుకోవాలని ఆయన హితవు పలికారు.

## బంగారు గనిలో భారీ ప్రమాదం

### - 48 మంది దుర్మరణం



పశ్చిమ ఆఫ్రికా దేశమైన మాలిలో ఒక షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. శనివారం(ఫిబ్రవరి 15) ఇక్కడ అక్రమంగా నిర్వహిస్తున్న బంగారు గని కూలిపోయి 48 మంది మృతి చెందారు. అనేకమంది గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఆఫ్రికాలో బంగారం ఉత్పత్తి చేసే ప్రధాన దేశాలలో మాలి ఒకటి. ఇక్కడి గనులలో ఇటువంటి ప్రమాదాలు తరచుగా జరుగుతాయి. ఈ క్రమంలోనే శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో గని కూలిపోవడంతో 48 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఇది రెండో ప్రమాదం కావడం గమనార్హం. స్థానిక అధికారులు ఈ సంఘటనను ధృవీకరించగా, కెనిబా గోల్డ్ మైనర్స్ అసోసియేషన్ మృతుల సంఖ్య 48గా పేర్కొంది. బాధితుల కోసం అన్వేషణ కొనసాగుతోందని పర్యావరణ సంస్థ అధికారి తెలిపారు. బంగారం ఇప్పటికే వెలికితీసిన గనిలో ఈ ప్రమాదం జరిగింది. గతంలో ఈ గనిని ఒక చైనా కంపెనీ నిర్వహించేది. మాలి ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో ఒకటి. ఇక్కడ అక్రమ మైనింగ్‌ను నియంత్రించడం అధికారులకు పెద్ద సవాలుగా మారింది. జనవరిలో కూడా, దక్షిణ మాలిలోని ఒక గని వద్ద కొండచరియలు విరిగిపడి కనీసం 10 మంది మరణించారు. చాలా మంది తప్పిపోయారు. వారిలో ఎక్కువగా మహిళలే ఉన్నారు. దక్షిణాఫ్రికాలో కూడా, మూసివేసిన గనులు చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్నారు. గత కొన్ని నెలలుగా దక్షిణాఫ్రికాలోని అత్యంత లోతైన గనులలో వందలాది మంది చిక్కుకున్నారు. వాస్తవానికి, ఈ గనులలో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి పోలీసులు వాటికి అన్ని సామాగ్రిని నిలిపివేశారు. దీని కారణంగా ప్రజలు ఆకలి, దాహంతో చనిపోతున్నారు. జనవరిలో వచ్చిన ఒక నివేదిక ప్రకారం 78 మంది మృతదేహాలను బయటకు తీశారు. కాగా 246 మందిని సురక్షితంగా తరలించారు. బయటకు వచ్చిన వారిలో కొందరు ఆకలి కారణంగా, చనిపోయిన తమ సహచరుల శరీర భాగాలను తినవలసి వచ్చిందని పేర్కొన్నారు.

## ఇండియా ఫోరం కొనసాగాలి



**న్యూఢిల్లీ:** కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలతో జతకట్టిన 'ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా)' ఫోరం ఇక ముందు కూడా కొనసాగాలని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇండియా టుడే %-% సి ఓటర్ సంస్థలు సంయుక్తంగా చేపట్టిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. 2024లో ఎన్‌డిఎకు వ్యతిరేకంగా బరిలోకి దిగిన 'ఇండియా' పార్టీలు బిజెపికి ముచ్చెమటలు పట్టించిన సంగతి విదితమే. ఈ ఫోరం ప్రభావంతో బిజెపి సీట్లు తగ్గిపోవడంతో పాటు కేంద్రంలో మనుగడ సాగించాలంటే జెడియు, టిడిపి వంటి భాగస్వామ్యపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే విషయాన్ని ప్రస్తావించిన ప్రజలు ప్రజా వ్యతిరేక మోడీ సర్కార్ గద్దె దిగాలంటే 'ఇండియా' ఫోరం కొనసాగాల్సిందేనని ఆకాంక్షించారు. భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి, ఎన్‌డిఎను నిలువరించడానికి 'ఇండియా' కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో అనుకున్న ఫలితం రాకపోవడంతో ఆ తరువాత ఇండియా బ్లాక్‌లోని పార్టీలన్నీ ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. చాలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వేర్వేరుగా ఎవరికి వారే అన్నట్లు పోటీ చేయడంతో బిజెపి లాభపడుతూవచ్చింది. దీంతో 'ఇండియా' మనుగడపైనే నీలి నీడలు కమ్ముకున్న నేపథ్యంలో దేశ ప్రజలు దాని మనుగడ చాలా అవసరమని పేర్కొనడం గమనార్హం. ఇండియా టుడే %-% సి ఓటర్ తమ సర్వేలో భాగంగా ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 వరకు 1,25,123 మంది ఓటర్లను కలిసి అభిప్రాయాలు స్వీకరించారు. సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి 'ఇండియా'గా కొనసాగాలని సూచించారు. కేవలం 26 శాతం మంది ఆ బ్లాక్ అనవసరమని పేర్కొన్నారు. అలాగే 'ఇండియా' ఫోరానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని 24 శాతం మంది కోరారు. ఆ తర్వాత స్థానంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 'ఇండియా'కు నాయకత్వం వహిస్తే బావుంటుందని 14 శాతం మంది పేర్కొన్నారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రివాల్ (9 శాతం), సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ (6 శాతం) తదుపరి స్థానాల్లో నిలిచారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 15 మందికి గాయాలు



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని నగరం న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి తొక్కిసలాట ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో 15 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైర్ ఇంజన్లతో ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తొక్కిసలాట లాంటి ఘటనలో 15 మంది గాయపడినట్లు తమకు సమాచారం అందిందని, వెంటనే ఢిల్లీ రైల్వే స్టేషన్ చేరుకొని సహాయక చర్యలు చేపట్టామని ఢిల్లీ అగ్నిమాపక సేవల అధికారి ఒకరు తెలిపారు. శనివారం రాత్రి 9.55 గంటల ప్రాంతంలో చోటుచేసుకున్నట్లు సదరు అధికారి పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మహాకుంభ్ ప్రాంతానికి నడపాల్సిన ప్రయాగరాజ్ రైళ్ల సర్వీసులు రద్దు అయ్యాయని ప్రకటించడంతో ఒక్కసారి ప్రయాణికుల్లో అలజడి మొదలై తొక్కిసలాట పరిస్థితికి దారితీసినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు మహిళలను వెనువెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో సహాయక బలగాలు, నాలుగు అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ అధిపతి అతుల్ గార్గ్ తెలిపారు. రైల్వే పోలీసులు, ఢిల్లీ పోలీసులు రైల్వే స్టేషన్ చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, క్షతగాత్రులను అందరినీ ఆసుపత్రికి తరలించామని పేర్కొంది.

## యుపిలో ఘోర రోడ్డు ప్రమాదం

## కుంభమేళాకు వెళ్తుండగా ఘటన



**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకున్నది. మీర్జాపుర్- ప్రయాగ్‌రాజ్ రహదారిపై బొలేరో వాహనం బస్సును ఢకొన్న ప్రమాదంలో దాదాపు 10 మంది యాత్రికులు మరణించారు. ఈ ఘటనలో మరో 19 మంది తీవ్రంగా గాయడినట్లు సమాచారం. వీరంతా కుంభమేళాకు వెళ్తున్న సమయంలోనే ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మీర్జాపుర్-ప్రయాగ్‌రాజ్ జాతీయ రహదారిపై కుంభమేళాకు యాత్రికులతో వెళ్తున్న బొలెరో వాహనం ఓ ట్రావెల్ బస్సును ఢకొట్టింది. ఈ ప్రమాదంలో పది మంది అడికక్కడే మృతిచెందారు. మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతులందరూ ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లాకు చెందినవారిగా అధికారులు గుర్తించారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మేజా సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. అతి వేగంగా వచ్చిన బొలెరో బస్సును ఢకొట్టింది. ఈ ఘటనలో బొలెరో వాహనం నుజ్జునుజ్జయింది. మరణించిన భక్తులందరూ బొలెరోలో ప్రయాణిస్తున్నవారేనని పోలీసులు తెలిపారు.

## యూఎస్ మిలిటరీలో ట్రాన్స్‌జెండర్ల నియామకాలపై నిషేధం

**వాషింగ్టన్ :** మహిళా క్రీడా పోటీల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనడాన్ని నిషేధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా ఆ దేశ మిలిటరీ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకాన్ని నిషేధించారు. ఈమేరకు అమెరికా సైన్యం ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేసింది. ‘ ట్రాన్స్‌జెండర్లు సైన్యంలో చేరడాన్ని అమెరికా మిలిటరీ విభాగం నిషేధిస్తుంది. అదే విధంగా సర్వీసులో ఉండగా, లింగమార్పిడి విధానాలకు అనుమతించబోం. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. అమెరికాకు సేవ చేయాలనుకునే జెండర్ డిస్ఫోరియా వ్యక్తులను మేం గౌరవిస్తాం. తమను తాము ట్రాన్స్‌జెండర్‌గా భావించే వారి నియామకాలను ఆపేస్తున్నాం. ఇప్పటికే సర్వీసులో ఉన్నవారు లింగమార్పిడి చేయించుకోవడానికి సంబంధించిన వైద్య ప్రక్రియలను నిలిపి వేస్తున్నాం ’ అని రాసుకొచ్చారు. ట్రంప్ మొదటిసారి అధికారం లోకి వచ్చిన సమయంలో కూడా ట్రాన్స్‌జెండర్లు సాయుధ దళాల్లో చేరకుండా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే అప్పటికే మిలిటరీలో పనిచేస్తున్న వారిని కొనసాగించారు. ఇక ప్రమాణ స్వీకారానికి ముందు నిర్వహించిన ర్యాలీలో మహిళల క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనకుండా నిలువరిస్తానని ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆ దిశగా ఇటీవల కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. తాజాగా ఆర్మీలో ట్రాన్స్‌జెండర్ల నియామకాన్ని తొలగించారు.

## ప్రతిష్టాత్మక ‘హిల్ హైవే’ను ప్రారంభించిన కేరళ

**తిరువనంతపురం :** కేరళలో కొండ ప్రాంతాల్లో ప్రయాణాన్ని ఆహ్లాదకరంగా, సౌలభ్యంగా తీర్చిదిద్దుతూ చేపట్టిన ప్రతిష్టాత్మక హిల్ హైవే ప్రాజెక్టు జీవం పోసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2895 కోట్ల సొంత నిధులతో చేపట్టిన ఈ రాజమార్గ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో నిర్మించిన 34.76 కిలోమీటర్ల మార్గాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. 1166 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టుకు కేరళ రూ.2,895 కోట్ల తన స్వీయ నిధులు ఖర్చు చేస్తోంది. ఈ ఏడాదిలోపే ప్రాజెక్టులోని ఇతర మార్గాల నిర్మాణం పూర్తి చేస్తామని విజయన్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, పర్యాటకం, వ్యవసాయ రంగాల్లో ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ కానుందని ఆయన చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్టు చేశారు. కాగా ప్రారంభోత్సవ కార్యాక్రమానికి రాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రి పిఎ మహ్మద్ రియాజ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ హిల్ హైవే పూర్తి చేయలేరంటూ అనేక రకాలుగా అవహేళనలు ఎదురైనా.. అకుంఠిత దీక్షతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. కొండ ప్రాంతాలను కలుపుతూ ఏ రాష్ట్రానికి కూడా తన సొంత హైవే లేదని, కేరళకే ఈ ఖ్యాతి దక్కుతుందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే లింటో జోసెఫ్‌బీ మాజీ ఎమ్మెల్యే జార్జ్ ఎం థామస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మార్గాన్ని ఉరలుంగల్ లేబర్ కాంట్రాక్టర్స్ కార్పొరేషన్ సొసైటీ నిర్మించడం విశేషం. కొండ ప్రాంతాల్లో నివసించేవారికి అత్యంత సౌలభ్యమైన రహదారి అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని కొండన్‌చెరి నుంచి కక్కదంపొయిలి వరకు నెల్లిపొయిలి, పుల్లూరంపర, పొన్నన్‌కాయం, పొన్నక్కల్, కూడరన్హి, కూంబర మీదుగా 34.76 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ తొలి దశ మార్గంలో రెండు వంతెనలు, 84 కల్వర్టులు, 42 కిలోమీటర్ల డ్రైన్లు, బస్సు స్టాప్‌లు, ఇంటర్ లాక్డ్ ఫుట్‌పాత్‌లతో పాటు ప్రధాన పట్టణాల్లో వీధి ద్వీపాలు కూడా ఏర్పాటు చేశారు.

## రాహుల్ గాంధీ తల్లి సోనియా గాంధీ క్రిస్టియన్

### - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 17 :** కులం, మతం, జాతి లేని వ్యక్తి అని రాహుల్ గాంధీపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తల్లి సోనియా గాంధీ క్రిస్టియన్‌నని తెలిపారు. రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్ గాంధీ, తండ్రి ముస్లిం అయితే.. రాహుల్ గాంధీ కూడా ముస్లిం కావాలని స్పష్టం చేశారు. అలా కాకుండా రాహుల్ మాత్రం బ్రాహ్మణ అంటున్నారని బండి అన్నారు. తండ్రి కులమే కొడుకుకు ఎందుకు రాలేదో కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని బండి కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ పక్కా ఇండియన్ అని బండి చెప్పారు. లవ్ జిహాదీ, దీంతో పాటు మత మార్పిడులకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం తేవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఎఫ్-35 విమానాలు కట్టబెట్టడమే ట్రంప్ లక్ష్యం



**న్యూఢిల్లీ :** అత్యంత వ్యయభరితమైన ఐదవ తరానికి చెందిన ఎఫ్-35 యుద్ధ విమానాలను ఎలాగైనా భారత్‌కు కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వున్నట్లు కనిపిస్తోంది. ఇటీవలే ఈ యుద్ధ విమానాన్ని ‘పనికిమాలిన, చెత్త డిజైన్’ అంటూ ట్రంప్ సలహాదారు ఎలాన్ మస్క్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెడుతూ చెత్తబుట్ట ఎమోజీని కూడా పంచుకున్నారు. సింగిల్ ఇంజను గల ఈ విమానం డిజైన్, నిర్మాణ బాధ్యతల రూపకర్తలను ‘ఇడియట్’ లుగా ముద్ర వేశారు. లాక్‌హీడ్ మార్టిన్ నిర్మించిన ఈ విమానాలు 2015లో అమెరికా మెరైన్ కార్ప్స్ సర్వీస్‌లో ప్రవేశించాయి. ఆ తర్వాత సంవత్సరానికి అమెరికా వైమానిక దళంలో చేరాయి. కాలం చెల్లిన విమానాలంటూ మస్క్ ముద్ర వేసిన ఈ విమానాలను మోడీ ప్రభుత్వం కొనుగోలు చేసేలా చూడడం ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వ లక్ష్యంగా వున్నట్లు కనబడుతోంది. ప్రధాని మోడీ అమెరికాలో జరిపిన రెండు రోజుల పర్యటనపై స్వదేశంలో అనేక విమర్శలు తలెత్తుతున్నాయి. అమెరికాలో చట్టబద్ధమైన పత్రాలు లేకుండా నివసిస్తున్న భారతీయులను అత్యంత అమానుషమైన రీతిలో ట్రంప్ స్వదేశానికి పంపించడంపై ఇక్కడ సర్వత్రా విమర్శలు, ఖండనలు వచ్చాయి. ట్రంప్‌తో భేటీ సమయంలో దీని గురించి మోడీ ప్రస్తావిస్తారని అందరూ భావించారు, అది జరగలేదు, అలాగే అమెరికాలో ముడుపుల వ్యవహారంలో కేసులు నమోదైన గౌతమ్ అదానీ వ్యవహారాన్ని లేవనెత్తుతారని కూడా భావించారు. అదీ జరగలేదు. ఈ పర్యటన సారాంశాన్ని పరిశీలించినట్లైతే, అమెరికాలో అత్యంత చెత్త రికార్డు వున్న ఎఫ్-35 యుద్ధ విమానాలను ఎలాగైనా భారత్‌కు కట్టబెట్టడంతో పాటూ పెద్ద మొత్తంలో రక్షణ రంగ విక్రయాలు జరపాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తున్నట్లు కనబడుతోంది.

## అమెరికాను ముంచెత్తిన భారీ వర్షాలు, తుఫాన్లు..

అగ్రరాజ్యం అమెరికాలో ఈ సమయంలో తీవ్ర వాతావరణ మార్పులు కలిగిన భారీ వర్షాలు, తుఫాన్లు రావడంతో అనేక రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తాయి. ఈ వరదల కారణంగా అక్కడి వాగులు, వంకలు పొంగిపొర్లడం, భారీగా గాలులు వీచడం, ఇతర ప్రకృతి విపత్తులు చోటుచేసుకోవడంతో ప్రజల ఆస్తులు ధ్వంసమయ్యాయి. వరదల వల్ల అనేక ప్రాంతాల్లో ఆపత్కాల పరిస్థితులు ఏర్పడగా, ముఖ్యంగా కెంటుకీ రాష్ట్రం అత్యధికంగా ప్రభావితమైంది. ఈ వరదల కారణంగా, ఇప్పటి వరకు 9 మంది ప్రాణాలు కోల్పోయారు. అతి తీవ్ర వరదలు, కార్లు నీటిలో చిక్కుకుని మునిగిపోయి అనేక మంది ప్రాణాలను ముంచిపెట్టాయి. వరదలతో కూడిన గాలుల వలన విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు 39,000 ఇళ్లలో విద్యుత్ నిలిచిపోయింది, దీంతో ఆ ప్రాంతం లోనివారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని కెంటుకీ గవర్నర్ ఆండీ బెషీర్ తెలిపారు. కెంటుకీ గవర్నర్ ఆండీ బెషీర్ వరదలపై విచారం వ్యక్తం చేస్తూ, “వరదలు కారణంగా అనేక ప్రాణనష్టం జరిగి దు:ఖిత పరిస్థుతులు ఏర్పడినట్లు వర్ణించారు. ఈ పరిస్థితుల్లో సహాయక చర్యలు వేగంగా చేపట్టాల్సిన అవసరం ఉంది. వందలాది మంది వరదల్లో చిక్కుకున్నారు, వారిని కాపాడడానికి సహాయక బృందాలు అందుబాటులో ఉన్నాయి” అని పేర్కొన్నారు. ఈ సహాయక చర్యలను సమన్వయం చేయడానికి ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి అధికారమిచ్చారు. ట్రంప్ ప్రభుత్వం అనుకున్నట్లుగా సహాయక చర్యలను వేగంగా చేపట్టే ప్రయత్నం చేస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా వరదలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ట్రంప్ సర్కార్ సహాయక చర్యలను వేగవంతంగా చేపట్టడానికి, ఫెడరల్ నిధుల ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఆయన చెప్పారు, “ప్రాణనష్టం జరగకుండా చూస్తూ, సహాయ చర్యలను సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సేవలను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం” అని పేర్కొన్నారు. ఇక, అధికారుల వద్ద ఉన్న సమాచారం ప్రకారం, ఈ వరదలతో దాదాపు 15 సెంటీమీటర్ల వరికి వర్షం కురవడంతో, వాగులు, వంకలు విస్తరించి పోవడంతో మరిన్ని విపత్తులు చోటుచేసుకోవడం ఖాయమని నేషనల్ వెదర్ సర్వీస్ సీనియర్ ఫోర్కాస్టర్ బాబ్ ఒరావెక్ చెప్పారు.

## తొక్కిసలాటపై విచారణ ప్రారంభం

**న్యూఢిల్లీ :** ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటపై విచారణ ప్రారంభమైంది. ఇద్దరు సభ్యులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఆదివారం నుంచే తన పనిని ప్రారంభించిందని రైల్వే శాఖ తెలిపింది ఈ నివేదిక వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని ఉత్తర రైల్వే సీపీఆర్ఓ హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ తెలిపారు. అలాగే ఈ ఘటనపై రైల్వే శాఖ ఆదివారం ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న రైళ్ల పేర్లు ఒక విధంగా ఉండటమే ఈ తొక్కిసలాటకు కారణంగా ఈ నివేదిక తెలపడం విశేషం. శనివారం రాత్రి రెగ్యులర్‌గా నడిచే ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రావడం కొంత ఆలస్యమైందని, ఈ రైలు కోసం 14వ ప్లాట్‌ఫామ్‌పై భారీ సంఖ్యలో ప్రయాణీకులు వేచి ఉన్నారని తెలిపింది. అయితే ఈ సమయంలోనే 12వ ప్లాట్‌ఫామ్‌పై ప్రయాగ్‌రాజ్ ప్రత్యేక రైలును ప్రకటించారని పేర్కొంది. దాని పేరు కూడాఒకేలా ఉండటంతో ఆ రైలునే తాము ఎక్కాల్సినదిగా భ్రమించి అక్కడకు వెళ్లేందుకు ఒక్కసారిగా చాలా మంది కదలడంతో తొక్కిసలాట జరిగిందని ప్రాథమికి నివేదిక పేర్కొంది. భారీగా ప్రయాణికులు ఉన్నా సరైన ఏర్పాట్లు చేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఢిల్లీ పోలీసులు తెలిపారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల మధ్యలో దాదాపు 2600 టిక్కెట్లను సిబ్బంది విక్రయించారని, ఫలితంగా స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసి పోయిందని, అదుపు చేయడం కష్టమైందని డిప్యూటీ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 18కి చేరుకుంది. మరో 15 మంది గాయపడ్డారు. మృతదేహాలను, క్షతగాత్రులను లోక్‌నాయక్ జయ ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పగాయాలైనవారికి రూ.లక్ష ఇస్తామని తెలిపింది.

## కులగణన సర్వేలో పాల్గొనండి: మంత్రి పొన్నం



**హైదరాబాద్ ఫిబ్రవరి 17 :** కులగణన వివరాల నమోదుకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ప్రజలకు ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం ఆయన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. కుల సర్వే లో పాల్గొనని వారు సమాచారం ఇవ్వని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. తెలంగాణ జనాభా లెక్కల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరెంతో వారికంత న్యాయం జరగాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో చట్ట బద్ధత చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం స్పష్టం చేశారు. కులగణనలో పాల్గొనని వారు ఈనెల 28 వరకు నమోదు చేసుకోవచ్చని, దీని కోసం టోల్ ఫ్రీ నం. 040-211 11111ను ఏర్పాటు చేయడం జరిగిందని, తాము కుల సర్వేలో పాల్గొనలేదని ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎంపిడిఒ కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని పొన్నం సూచించారు. ఆన్లైన్ లో నమోదు చేసుకునే వారు కులగణన కోసం ఇక్కడ క్లిక్ చేయాలని సూచించారు, కులగణన సర్వేలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొని అందుతున్న పథకాలు అర్హులుగా ఉండాలన్నారు. ఎక్కడెక్కడ కుల సర్వేలో పాల్గొనలేదో అక్కడ కుల సంఘాల నేతలు, మేధావులు ప్రొఫెసర్లు వారికి అవగాహన కల్పించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేసిన కోట్ల హన్మంతు ముదిరాజ్



**కొడంగల్ (మన వెలుగు) ఫిబ్రవరి 17:-** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6వ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థుల వరకు పరీక్ష ప్యాడ్ లను సుమారు 500 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగ కోట్ల హన్మంతు ముదిరాజ్ గారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే నిర్దిష్ట లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా నిరంతరం కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు సాధించి ఇటు చదువుకున్న పాఠశాలలకు, అటు కన్న తల్లిదండ్రుల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులకు చదువుకోవడానికి ఇబ్బందులు ఎదురైనా వాటిని తీర్చేందుకు కోట్ల హన్మంతు ముదిరాజ్ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పాఠశాల అధ్యాపకులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్ గారు.మాజీ ఎంపీటీసీ మంజులదస్తప్ప గారు,ప్యాట బిచ్చప్ప గారు,శివరాంసింగ్,మలే అంజి, మరియు మండల నాయకులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ లో విద్యార్థుల ప్రతిభ





**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 17:** నేషనల్ మీన్స్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ముధోల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయురాలు గీత తెలిపారు. ప్రతీక్ష, మేఘన, పూజ ముగ్గురు విద్యార్థులు స్కాలర్షిప్ కు ఎంపికయ్యారని 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు వీరికి ప్రభుత్వపరంగా స్కాలర్షిప్ అందుతుందనన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయ బృందము, గ్రామస్తులు అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ వామపక్షాల నిరసనను విజయవంతం చేయండి

### - ఎమ్మెల్సీగా శ్రీ పుట్టూకూరి నరేందర్ రెడ్డి, సిపిఐ సంపూర్ణ మద్దతు




**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 17:** సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశము సీపీఐ కార్యాలయం లో కామ్రేడ్.ఎస్.కైలాష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి కామ్రేడ్ ఎస్.విలాస్ సీపీఐ జిల్లా కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరైనారు.కామ్రేడ్ .యల్ ఆర్ ఉపాలి జిల్లా సహాయ కార్యదర్శి హాజరైనారు. కామ్రేడ్ ఎస్ విలాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంప్రవేశ పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ ఈ నెల 18 మరియు 19 న నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా ఈ నెల 27 న జరిగే యం యల్ సి ఎన్నికలలో శ్రీ.పుట్కూర్ నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ వారి కి సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని వారిని అత్యధిగా మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. పార్టీ సభ్యత్వం కు నిర్మల్ జిల్లాలో బాగా ఆదరిస్తున్నారని కావున ఈ నెల 28 లోగా అందించాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరుగుచున్నవని దీని కి కడెం,దస్తూరాబాద్ మండలలో ధర్నా నిరసన కార్యక్రమాలు చేపటడతమని అన్నారు. స్కీమ్ వర్కర్స్ నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.సివిల్ సప్లై హమాలీ ల కు పెరిగిన కూలీ రెట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ ?.7500/ చెల్లించాలని ,వలస కార్మికులు లోకల్ కార్మికులతో కలసి యూనియన్ సభ్యత్వం చెల్లించి పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్.భూక్యా రమేష్,దస్తూరాబాద్ ,లక్మన్,సోమేష్ భైంసా,బాదర్ ముధోల్, లు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి తరలిరండి

### - హైదరాబాదులో భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని విజ్ఞప్తి



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 17:** గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అతి తక్కువ ధరకే ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యుల సమస్యల పరిష్కారానికి ఆర్ఎంపి సోదరులందరూ మంగళవారం హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని భైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ పిలుపునిచ్చారు, సోమవారం ఏర్పాటుచేసిన వేరే కల సమావేశంలో వారు మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ సభతోనైనా స్పందించి ఆర్ఎంపీలకు శిక్షణ అందించి గుర్తింపు నిచ్చే విధంగా చర్యలు చేపట్టే అవకాశం ఉన్న దృశ్య గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఆర్ఎంపి తరలి రావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, హైదరాబాదులోని ఇందిరా పార్కులో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఉద్యమ సారధి ఎమ్మెల్సీ కోదండరాం, జనవిజ్ఞాన వేదిక నాయకులు రమేష్, డాక్టర్ వి బ్రహ్మారెడ్డి, డాక్టర్ గోవిందరెడ్డి తో పాటు, ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ల రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు,

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




**ముధోల్ ( మన వెలుగు ) ఫిబ్రవరి 17:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు క ల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జ న్మదిన వేడుకలను నియోజక వర్గ బీఆర్ఎస్ సమితి సభ్యులు కిరణ్ కుమార్ కొమ్రెవార్ పిలు పు మేరకు మండల కేంద్రమైన ముధోల్ లో ఘనంగా నిర్వ హించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సోమవా రం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగు లకు పండ్లను పంచి పెట్టారు.అ నంతరం కేసీఆర్ జన్మదిన సం దర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కను నాటారు.ఈ సం ద ర్భంగా కార్యకర్తలు మాట్లాడు తూ రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రా ణత్యా గానికి సిద్ధపడి తెలంగా ణ సాధించారని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నా రు.బం గారు తెలంగాణ కేసీఆర్ తోనే సాధ్యమవుతుందన్నా రు.కేసీ ఆర్ నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో ఉండాలని భగవం తుని కోరుకున్నారు.అనంతరం కేక్ ను కట్ చేసి మిఠాయిలను ఒకరి నొకరు పంచి పెట్టుకున్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బండారి గంగాధర్, మాజీ సర్పంచ్ మరిభ,కన్నోల్ల అంజ య్య, లతీఫ్, పండరి,గం గాధర్, లక్ష్మణ్, విఠల్ కాంబ్లె, యూను స్,కొంద్రు భూమ్మన్న రెడ్డి,గంగాధర్ తో పాటు తదితరలున్నారు.

## బాసర పుష్కరఘాట్ వద్ద ఒక వ్యక్తి మృతి



**బాసర (మన వెలుగు) ఫిబ్రవరి17:** బాసర గోదావరి నది మొదటి పుష్కర ఘాట్ వద్ద ఓ యువకుడు మృతి చెందాడు ఘటన చేసుకో చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు మహారాష్ట్ర నాందేడ్ జిల్లా ధర్మాబాద్ మండలం రత్నల్లి గ్రామానికి చెందిన పవర్ బాలాజీ అనే యువకుడు గోదావరి నది లో స్నానం చేస్తుండగా కాలుజారి నీటిలో పడడంతో మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు

## కూకట్ పల్లిలో యూరో కిడ్స్ యానువల్ డే సెలబ్రేషన్స్




**కూకట్ పల్లి(మన వెలుగు) ఫిబ్రవరి 17:** క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యకు తమ స్కూలు ప్రాధాన్యత నిస్తుందని యూరో కిడ్స్ స్కూల్ యజమాని రమ్యశ్రీ పేర్కొన్నారు. తమ సంస్థకు చెందిన చింతల్, గాజుల రామార%శీ% బ్రాంచీలకు సంబంధించి యాన్యువల్ డే ఉత్సవాలను కూకట్పల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి లక్ష్యాలకు అనుగుణంగా విద్యను నేర్పడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పాటలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై తమ చిన్నారులను ప్రోత్సహించారు.

## పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించాలి




**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 17:** పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించాలని వాగ్దేవి పాఠశాల యాజమాన్యం అన్నారు. 32వ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్ పోటీ పరీక్ష డిసెంబర్ 28 లో నిర్వహించడం జరిగింది. అయితే ఈ పోటీ పరీక్షల్లో గెలిచిన విజేతలకు ఈనెల 16న నిర్వహించిన హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ నాంపల్లి తెలుగు లలిత కళాతరుణంలో జరిగినటువంటి కార్యక్రమంలో 32వ సివి రామన్ యంగ్ జీనియస్ ఒలంపియాడ్ అవార్డులను తెలుగు సినీ నటుడు రమేష్ రావు చేతుల మీదుగా బహుమతులను విద్యార్థులకు ప్రధానం చేశారు. సోమవారం వాగ్దేవి విద్యానికేతన్ సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా నుండి మొట్టమొదటి మరియు జిల్లా రెండవ ర్యాంకులను వాగ్దేవి విద్యానికేతన్ స్కూల్లో చదువుతున్న సమృద్ధి(1వ తరగతి), తేజ్ ప్రీత్ కౌర్ (8వ తరగతి) లు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వాగ్దేవి విద్యనికేతన్ ప్రిన్సిపాల్, డైరెక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మరిన్ని పోటీల్లో పాల్గొని స్కూలుకు మంచి పేరుతెవాలని అన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంక్స్ సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## కారు బైక్ తీసుకొని ఒకరు మృతి



**బాసర (మనవెలుగు) ఫిబ్రవరి17:** బాసర మండలంలోని నిజాంబాద్ నుంచి భైంసా మీదుగా వెళ్లి ప్రధాన రహదారి బాసర త్రిబుల్ ఐటీ వద్ద కార్ బైక్ కొన్నాయి ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న ఓ యువకుడు ఘటన స్థలంలోనే మృతి చెందాడు ఘటన స్థలానికి పోలీస్ సిబ్బంది చేరుకొని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని కేసు నమోదు చేసుకొని అక్కడ్నుంచి వెళ్లారు

## ఆరు గ్యారెంటీల అమలుకై చలో హైదరాబాద్



**ముధోల్ (మన వెలుగు) ఫిబ్రవరి 17:** రాష్ట్ర ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇతర అన్ని హామీలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్మల్- ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జే.రాజు పిలుపునిచ్చారు. సోమవారం భైంసా మండలం హంపోలి గ్రామంలో ఫిబ్రవరి 20 నాటి చలో హైదరాబాద్ కార్యక్రమ గోడ ప్రతులను విడుదల చేసి ఆయన మాట్లాడుతూ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమయింది అన్నారు. రెండు లక్షల రైతుల రుణ మాఫీ కొందరికి అయిందని, రైతు భరోసా 15000 ఇస్తా అని చెప్పి 12000 మాత్రమే అది కొంతమందికే ఇచ్చారన్నారు. మహాలక్ష్మి పథకం లో 2500 గురించి, పెన్షన్ల గురించి మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. ప్రతి కుటుంబంలోని అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు అప్లై చేసుకోమని చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు భ్రుతిని విడుదల చేయాలని, బూటకపు ఎన్కౌంటర్లు నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భైంసా డివిజన్ నాయకులు దీనాజీ, విట్టల్, సాయినాథ్, బాబు, సురేష్, ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి

### 45 రోజుల జైలు శిక్ష, 5 వందల జరిమాన

**జగిత్యాల (మన వెలుగు) ఫిబ్రవరి 17 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన అలిశెట్టి బాలకృష్ణ 30 సంవత్సరాలు అనే వ్యక్తి మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 45 రోజుల జైలు శిక్ష,500 రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి మతి నీలిమ సోమవారం తీర్పునిచ్చారు.

# యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ కూకట్ పల్లి

## - అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా,దద్దు సురేష్ యాదవ్



**కూకట్ పల్లి(మన వెలుగు) ఫిబ్రవరి 17 :** (యూనియన్లకు అతీతంగా) ప్రెస్ క్లబ్ కూకట్ పల్లి అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గ చిత్తారమ్మ ఆలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ (యూనియన్లకు అతీతంగా) అధ్యక్షులుగా ఎర్రయాకాయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులందరికి సంక్షేమ పథకాలు అందజేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావును కలిశారు. ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పివి నాగరాజు కుమార్, కిషోర్ చారి, సలహాదారులు మధుసూదనాచారి, కళ్యాణ్ చక్రవర్తి, అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా దద్దు సురేష్ యాదవ్, కోశాధికారిగా బెల్లం శంకర్ తో పాటు ఉపాధ్యక్షులుగా శ్రీరామ్, ధనుంజయ్ చారి, ఆనందరావు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చందు, లక్ష్మి, నాగమణి,కార్యవర్గ సభ్యులుగా రవీందర్ రెడ్డి, పబ్లిసిటీ సెల్ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, నియమితులయ్యారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, మహేందర్, చంద్రశేఖర్, అంజి బాబు, వీరారెడ్డి, ,వినీల్ గౌడ్, శ్రీధర్, రంజిత్, ప్రభాకర్ రెడ్డి, కూరాకుల నరసింహారావు, హేమంత్, సునీల్ వినీల్ గౌడ్, వీరేంద్ర, రవీందర్ రెడ్డి, సురేష్,తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి

## - హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ఎస్ఐ గా పదోన్నతి పొందిన సయ్యద్ తకిఉద్దీన్



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 17 :** జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ తకిఉద్దీన్ కి హెడ్ కానిస్టేబుల్ ను%శీ%డి ఏఆర్ఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్ఎస్ఐ పదోన్నతి చిహ్నం స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన మీరు రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం పోలీసుల స్పెషల్ డ్రైవ్




**ఇబ్రహీంపట్నం (మన వెలుగు) ఫిబ్రవరి 17 :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన ముక్కెర శ్రీకాంత్ రాయల్ ఎన్ఫీల్డ్ బండికి శబ్దం ఎక్కువగా వచ్చేందుకు అదనంగా సైలెన్సర్ పెట్టడం వల్ల ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి నందుకు అతని బండి సైలెన్సర్ తీయించడం జరిగింది. ఇక మీదట ఎవరైనా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రూల్స్ పాటించని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేసేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి ఎస్ఐ అనిల్ సూచించారు.

# భారత్‌లో ఓటింగ్.. నిధులు ఆపేసిన అమెరికా

అమెరికా రాజకీయాలు, ప్రభుత్వాలపై ధనిక పెట్టుబడిదారుల ప్రభావం చాలా ఎక్కువ. అందుకే అపర కుబేరుడు ఎలాన్ మస్క్ ఇప్పుడు అమెరికా ప్రభుత్వంలో చక్రం తిప్పగలుగుతున్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గెలుపులోనూ ఎలాన్ మస్క్ కీలకపాత్ర పోషించారు. అందుకు ప్రతిఫలంగా ఎలాన్ మస్క్‌కు ట్రంప్ ప్రభుత్వంలోని కీలకమైన 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ' (డోజ్) విభాగం సారథి పోస్టు దక్కింది. ఈ హోదాలో మస్క్ వరుసపెట్టి సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా ఆయన భారతదేశ ఓటర్లతో ముడిపడిన ఒక వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు. అమెరికా ప్రభుత్వం దుబారా ఖర్చులకు కోత పెట్టడం, అదనపు ప్రభుత్వ ఉద్యోగులను ఇళ్లకు సాగనంపడం అనేవి 'డోజ్' విభాగం ప్రధాన లక్ష్యాలు. అమెరికా సర్కారు ప్రపంచ దేశాలకు వివిధ రకాల కార్యక్రమాల అమలు కోసం ఏటా నిధులను సమకూరుస్తుంటుంది. ఈక్రమంలోనే భారతదేశంలో జరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను, పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అమెరికా అందించే రూ.182 కోట్ల (21 మిలియన్ డాలర్ల) నిధిని డోజ్ సారథి ఎలాన్ మస్క్ రద్దు చేశారు. ఈ నిర్ణయంపై బీజేపీ నేత అమిత్ మాలవీయ ఘాటుగా స్పందించారు.

# బీజేపీ, కాంగ్రెస్ మధ్య కుల,మతాల పంచాయతీ




**హైదరాబాద్ (మన వెలుగు) ఫిబ్రవరి 17 :** తెలంగాణలో మరే సమస్యలు లేనట్లుగా కాంగ్రెస్, బీజేపీలు తమ అగ్రనేతల కులాలు, మతాలపై చర్చించుకుంటున్నాయి. కులగణన చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ బీసీ జనాభా తక్కువగా ఉందని ఆందోళనలు నిర్వహించింది. దీంతో కులగణనలో పాల్గొనని వారి కోసం రీ సర్వే చేయాలని నిర్ణయించారు. ఈ రీ సర్వే వ్యవహారం ఇప్పుడు ఎవరూ చర్చించడం లేదు. మోదీ కులం ఏమిటి.. రాహుల్ గాంధీ, కుల మతాలు ఏమిటి అన్నదానిపై మాత్రం విస్తృతంగా చర్చిస్తున్నారు.ఓ సమావేశంలో మోదీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని చేసిన ఆరోపణలు హైలెట్ అయ్యాయి. దీంతో బీజేపీ నేతలు ఇక తమకు ఏ పని లేదన్నట్లుగా రాహుల్ కులమతాల గురించి చర్చించడం ప్రారంభించారు. రాహుల్ మతం, కులం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ ముస్లిం అని బండి సంజయ్ అంటారు. రాహుల్ గాంధీ కన్వర్టెడ్ గాంధీ అని మరో నేత అంటారు. ఇలా రాహుల్ కుల మతాలను హాట్ టాపిక్ చేసి మాట్లాడుతున్నారు.కాంగ్రెస్ పార్టీ వీరికి కౌంటర్ ఇస్తోంది. కాంగ్రెస్ లోని కొంత మంది నేతలు దేశవ్యాప్తంగా కులగణన చేసి.. ఆ ఫాంతో రాహుల్ ఇంటికి వెళ్తే చెబుతారని బీజేపీ నేతలకు సలహాలిచ్చారు. అయితే జగ్గారెడ్డి మాత్రం రాహుల్ గాంధీ బ్రహ్మిణ్, హిందూ అని సర్టిఫికెట్ ఇచ్చేశారు. ఇలా వీరి మధ్య జరుగుతున్న చర్చలు ఇతర అంశాలను హైలెట్ కాకుండా చేస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ అసహనానికి గురవుతోంది. రెండు పార్టీలు డ్రామాలుడున్నాయని.. రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతం అయితే ఏంటని కవిత ప్రశ్నిస్తున్నారు.

# బ్రాహ్మణులు వ్యాపార రంగాలలో కూడా రాణించాలి



**కూకట్పల్లి (మన వెలుగు) ఫిబ్రవరి17:** సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ సమావేశం కూకట్ పల్లి లోని లోధా క్లబ్ హౌస్ లో జరిగినది. ఈ సమావేశానికి 150 మంది బ్రహ్మణ వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి, సీట్ జాతీయ అధ్యక్షులు సత్యం శ్రీరంగం, వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఎస్ బి రామ్, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, బోర్డు అఫ్ ట్రస్టీస్ సివిఆర్ మూర్తి , శ్రీకాంత్ గోటేటి , వ్యవస్థాపకలు శ్రీ అమ్రీత్ ముళ్ళపూడి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సభ్యులను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహించే విధంగా అన్ని జిల్లాల స్థాయిలో తెలంగాణాలో సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ విస్తరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేసారు, అదే విధంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట లలో రాష్టాలలో ఉందని, బ్రాహ్మణులు కూడా వ్యాపార రంగాలలో కూడా రాణించగలరని నిరూపించాలన్నారు. వ్యాపార వేత్తలకు పెట్టుబడులకు బెస్ట్ ప్లేస్ తెలంగాణ రాష్టం. రాష్ట భవిష్యతు కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, వ్యాపార వేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శివాలయం ప్రాణ ప్రతిష్టాపన మరియు ద్వజస్తంభం ప్రతిష్టాపన



**కొడంగల్ (మన వెలుగు )ఫిబ్రవరి 17:** దౌల్తాబాద్ మండలం లోని గోకఫశాల్వద్ నూతనంగా శివాలయం నిర్మాణం చేశారు ఈ శివాలయానికి దాదాపుగా ఒక కోటి రూపాయలు ఖర్చు చేసి నిర్మాణం చేపట్టారు. ద్వాజస్తంభం ప్రతిష్టపన మరియు కళ్యాణం హోమం కార్యక్రమం లో ముక్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సోదరుడు తిరుపతిరెడ్డి గారు పాల్గో ని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. గోకఫశాల్వద్ లో ప్రజలు తండప తండాలు గా వచ్చి భక్తి శ్రద్ధలతో దైవకార్యం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వెంకట్రావు గారు, బోడి వెంకటరెడ్డి గారు, వీరన్న సార్ గారు, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు,రెడ్డి శ్రీను, మహిపాల్,కోట్ల హన్మంతు ముదిరాజ్,నరేందర్, మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## - జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఫిబ్రవరి 17 :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న హోంమంత్రి వంగలపూడి అనిత

## - టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడితో హోంమంత్రి సమావేశం

## - ఉపమాక ఆలయ అభివృద్ధికి సహకరించాలి

## - చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించాలని టీటీడీ ఛైర్మన్ కు ఆహ్వానం



**తిరుమల (మన వెలుగు) ఫిబ్రవరి 17 :** శ్రీవారిని హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు హోంమంత్రికి స్వాగతం పలికి.. దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆశీర్వచనం చేసి.. ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. రథసప్తమి, బ్రహ్మోత్సవాల లాగే శివరాత్రి ఉత్సవాలను కూడా ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.శ్రీవారి దర్శనానంతరం ఛైర్మన్ కార్యాలయంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుతో హోంమంత్రి అనిత సమావేశం అయ్యారు. తన సొంత నియోజకవర్గం పాయకరావుపేటలోని చారిత్రాత్మక ఉపమాక వెంకన్నస్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ నిధులు కేటాయించాలని ఛైర్మన్ బీఆర్ నాయుడిని హోంమంత్రి అనిత కోరారు. 2017లో ఆలయాన్ని టీటీడీకి అప్పగించినా.. ఇప్పటి వరకు అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హోంమంత్రి ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ అభివృద్ధికి నాడు సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఆలయం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరించమని టీటీడీ ఛైర్మన్‌ను కోరినట్లు హోంమంత్రి తెలిపారు. ఉపమాక క్షేత్ర అభివృద్ధి కోసం గతంలో టీటీడీ ఈవో శ్యామలరావుకు కూడా హోంంత్రి వినతి పత్రం సమర్పించారు. హోంమంత్రి అనిత విజ్ఞప్తిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఉపమాక ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. టీటీడీ చీఫ్ ఇంజినీర్‌ను పిలిపించి అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సిద్ధం చేయమని ఆదేశించారు. ఈ విషయాన్ని హోంమంత్రి అనిత మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఆగమశాస్త్రం మేరకు ఆలయంపై నుంచి విమానాలు వెళ్లకూడదు. తరుచుగా విమానాలు వెళ్లడంపై విచారణ జరిపిస్తున్నాం. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి అనిత తెలిపారు. రాబోయే మార్చి 10వ తేదీన ఉపమాక వెంకన్నస్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ ఆలయాన్ని సందర్శించాలని కోరారు. లక్షన్నర మందికి పైగా భక్తులు ఉత్సవాలకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపమాకలో స్వామి సన్నిధిలో 20 రోజులపాటు జరిగే జాతరలో అమ్మే మసాలదినుసుల ప్రత్యేకత గురించి టీటీడీ ఛైర్మన్ కు హోంమంత్రి వివరించారు. మసాలాదినుసులు రోజువారీ ఆహారంలో వినియోగించుకోవడం వలన అనారోగ్యం దరిచేరదని స్థానిక ప్రజల నమ్మకమని పేర్కొన్నారు. ఉపమాక క్షేత్రంలో రాత్రులు శ్రీవారు అక్కడే సేదతీరుతారని ప్రశస్తిగా చెప్పుకుంటారన్నారు. దేశంలో ప్రతి రోజూ వెంకన్నస్వామిని అభిషేకించే ఆలయం ఉపమాక ఒక్కటే అని ఆలయ విశిష్ఠతను తెలిపారు. నిత్యం ఉత్తర ద్వార దర్శనం జరిగే ఆలయం కూడా ఉపమాకే అన్నారు. నారదమహాముని చేతుల మీదుగా ఆలయం ప్రారంభించబడినట్లు పురాణాలు చెబుతున్నాయని హోంమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు కూడా పాల్గొన్నారు.

# టీమిండియాకు బిగ్ షాక్..



ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కు ముందు టీమ్ ఇండియా కష్టాలు పెరిగే అవకాశం ఉంది. ఆదివారం దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఎడమ మోకాలి గాయానికి గురయ్యాడు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేస్తున్న ప్రాక్టీస్ సెషన్‌లో రిషబ్ పంత్ నెట్ పక్కన నిలబడి ఉన్నాడు. ఆ తర్వాత కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కొట్టిన షాట్ అతని మోకాలికి తగిలింది. దీంతో రిషబ్ పంత్ చాలా బాధ పడ్డాడు. దీంతో పంత్ వెంటనే నేలపై పడుకొబెట్టి వైద్య బృందం చికిత్స అందించింది. మోకాలికి ఐస్ ప్యాక్ వేసినా కూడా వాపు కనిపించింది. ఐస్ పూసిన తర్వాత పంత్ తన కాళ్ళపై నిలబడి కాసేపు కుంటుతూనే ఉన్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన ఘోరమైన కారు ప్రమాదంలో అతను మోకాలికి తీవ్రమైన గాయమైన విషయం మనకు తెలిసిందే. ఇది జరిగిన వెంటనే హార్దిక్ పాండ్యా పంత్ వద్దకు వెళ్లి అతను బాగున్నాడా? లేదా అని తెలుసుకుని ఇద్దరూ ఒకరినొకరు కౌగిలించుకున్నారు. ఆ తర్వాత పంత్ ఎడమ మోకాలికి భారీగా బ్యాండేజ్ వేసుకుని అతను దుస్తులు మార్చుకునే గదిలోకి వెళ్లాడు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి పాకిస్థాన్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. భారత్ తన మ్యాచ్‌లన్నింటినీ దుబాయ్‌లో ఆడనుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది.

# ఐపీఎల్ 2025 షెడ్యూల్ వచ్చేసింది..




ఐపీఎల్ 2025 షెడ్యూల్‌ను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. దీంతో అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ఈ టోర్నీ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. టోర్నీ 13 వేదికల్లో జరగనుంది. తొలి మ్యాచ్ కేకేఆర్, ఆర్సీబీ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలో జరగనుంది. అలాగే రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య రెండో మ్యాచ్ జరగనుంది. టోర్నీలో మొత్తం 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఖూా 2025లో మార్చి 23న 5 సార్లు విజేతలుగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. రెండు జట్లకు ఫ్యాన్ ఫాలోయింగ్ విపరీతంగా ఉంది. టోర్నీ ఫైనల్ మ్యాచ్ మే 25న కోల్‌కతాలో జరగనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ షెడ్యూల్ విడుదలైంది. లీగ్ తొలి మ్యాచ్ మార్చి 22న కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ఈడెన్ గార్డెన్‌లో జరగనుంది. ఈసారి 65 రోజుల్లో మొత్తం 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరగనుంది. ఈసారి మొత్తం 13 వేదికలను ఎంపిక చేసింది. ఐపీఎల్ 2025 షెడ్యూల్‌లోని నాకౌట్ మ్యాచ్ మొదటి క్వాలిఫయర్ మే 20న, ఎలిమినేటర్ మ్యాచ్ మే 21న జరగనుంది. ఇది కాకుండా మే 23న క్వాలిఫయర్ 2 ఆడాల్సి ఉంది. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరగనున్నాయి. క్వాలిఫయర్ 2, ఫైనల్ కోల్‌కతాలో జరగనున్నాయి. మొత్తం 13 వేదికల్లో 65 రోజుల్లో 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. 74 మ్యాచ్‌లలో 70 లీగ్ దశ మ్యాచ్‌లు ఆడనుండగా, 3 ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉంటాయి, ఆపై ఫైనల్ ఆడనున్నారు. అయితే ఈసారి మొత్తం 12 డబుల్ హెడర్ మ్యాచ్ లు జరగనున్నాయి. అంటే రోజుకు 12 సార్లు 2 మ్యాచ్‌లు జరుగుతాయి.

# టీమిండియా టెస్టు కెప్టెన్‌గా బుమ్రా..?



రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా ప్రస్తుతం పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో బిజీగా ఉంది. రోహిత్ కెప్టెన్సీలో ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో జట్టు 1-3తో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. అయితే దీనికి ముందు జట్టు కివీస్ జట్టుపై స్వదేశంలో కూడా ఘోర ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ పేలవమైన ప్రదర్శన తర్వాత దీజజ× రోహిత్‌కు సంబంధించి భవిష్యత్తు కోసం ప్లాన్ చేయడం ప్రారంభించింది. బోర్డు ప్రస్తుతం టెస్టుల్లో అతని కెప్టెన్సీ ఎంపికలను అన్వేషించడంలో బిజీగా ఉంది. ఇక్కడ రోహిత్ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా ఎంపిక కానున్నట్లు తెలుస్తోంది. బుమ్రా కెప్టెన్‌గా మారితే వైస్ కెప్టెన్సీ విషయంలో సమస్య తలెత్తుతుంది. ఈ పదవికి పోటీదారులు ఎవరో ఇప్పుడు చూద్దాం. బుమ్రా కెప్టెన్‌గా మారితే పంత్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా మారేందుకు గట్టి పోటీదారుగా ఉన్నాడు. ఎందుకంటే అతను టెస్ట్ జట్టులో ఒక ముఖ్యమైన భాగం. టెస్టుల్లో పంత్ తన ప్రదర్శన ఆధారంగా అనేక మ్యాచ్‌లలో జట్టును విజయపథంలో నడిపించాడు. ఏడు దేశాల్లో (దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) సెంచరీలు సాధించిన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఇది కాకుండా అతనికి కెప్టెన్సీ అనుభవం కూడా ఉంది. పంత్ టీ20 ఫార్మాట్‌లో భారత జట్టుకు, ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాయకత్వం వహించాడు. భారత టెస్టు వైస్ కెప్టెన్‌గా పోటీ పడుతున్న ఆటగాళ్లలో శుభ్‌మన్ గిల్ పేరు కూడా ఉంది. గిల్ ప్రస్తుతం వన్డే జట్టుకు వైస్ కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ తప్పుకుని బుమ్రా కెప్టెన్‌గా మారితే గిల్‌ను వైస్ కెప్టెన్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భారత క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ కావడానికి ప్రధాన పోటీదారుల్లో కేఎల్ రాహుల్ ఒకరు. అయితే ప్రస్తుతం అతని కెప్టెన్సీ అనుభవం అంతంత మాత్రమే. రాహుల్ బ్యాటింగ్, నాయకత్వ నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకుని రాహుల్ వైస్ కెప్టెన్ బాధ్యతను పొందగలడు. 23 ఏళ్ల స్టైలిష్ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్ పేలుడు బ్యాటింగ్‌కు పేరుగాంచాడు. అతను గత ఒక సంవత్సరంలో జట్టు కోసం అద్భుతంగా ఆడాడు. అతని ప్రదర్శన, వయస్సును పరిగణనలోకి తీసుకుంటే రాబోయే పది నుండి 15 సంవత్సరాల వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగే అవకాశం ఉంది. ఈ కారణం చేత జైస్వాల్‌కు వైస్ కెప్టెన్ పదవి ఇవ్వొచ్చు.

# మరోసారి అగర్కార్- గంభీర్ మధ్య
# వాగ్వాదం.. ఈ ఆటగాళ్ల కోసమేనా..?




ప్రస్తుతం టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమవుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఏ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి? ఎవరికి అవకాశం ఇవ్వకూడదు అనే విషయంలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, భారత జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని వార్తలు వస్తున్నాయి. భారత ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో శ్రేయాస్ అయ్యర్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్, కెఎల్ రాహుల్‌లను చేర్చుకోవడంపై గంభీర్, అగార్కర్‌లు ఏకాభిప్రాయం వ్యక్తం చేయలేదని, దీనిపై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని వాదనలు వినిపిస్తున్నాయి. 'టైమ్స్ ఆఫ్ ఇండియా'లోని ఒక నివేదిక ప్రకారం.. అయ్యర్‌ను జట్టులో ఉంచడం, ఖూ రాహుల్- రిషబ్ పంత్ మధ్య వన్డేలకు మొదటి ఎంపిక వికెట్ కీపర్‌పై చర్చ జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో వికెట్ కీపర్‌గా పంత్ మొదటి ఎంపిక అని ఛాంపియన్స్ ట్రోఫీ జట్టును ప్రకటించినప్పుడు సెలక్షన్ కమిటీ హెడ్ అగార్కర్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో మూడు వన్డేల్లో ఆడే అవకాశం లభించని ఏకైక ఆటగాడు పంత్ మాత్రమే. భారతదేశం- ఇంగ్లండ్ మధ్య జరిగిన మొదటి ాణ× నుండి అయ్యర్‌ను దూరంగా ఉంచిన విషయం మనకు తెలిసిందే. అయితే చివరి క్షణంలో విరాట్ కోహ్లీ గాయపడటంతో అతను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చబడ్డాడు. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దీనిపై జట్టు దుబాయ్ వెళ్లే ముందు గంభీర్ మాట్లాడుతూ.. సిరీస్ మొత్తంలో అయ్యర్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టి ఉండాల్సింది కాదని చెప్పాడు. వన్డేల్లో యశస్వి జైస్వాల్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని, అందుకే అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చానని చెప్పాడు. ఇదే సమయంలో అయ్యర్ ఇంగ్లండ్‌పై రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. తద్వారా 4వ నంబర్ బ్యాట్స్‌మన్‌గా అతని స్థానాన్ని ధృవీకరించాడు.

# కివీస్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ




మరో మూడో రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఇప్పటికే ఈ టోర్నీ కోసం ఆయా వేదికలకు చేరుకొని చెమటోడుస్తున్నాయి. ఈ క్రమంలో న్యూజిలాండ్ మాజీ సారథి టిమ్ సౌథీ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఫెవరేట్‌గా బిరలోకి దిగుతున్న న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలుస్తుంది' అని అశాభావం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్‌లో ఇటీవల ముగిసిన ముక్కోణపు సిరీస్‌లో న్యూజిలాండ్ రాణించింది. అదే జోరుతో ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నద్ధమవుతోంది. ముక్కోణపు సిరీస్‌లో కివీస్ కొత్త పేసర్లతో బరిలోకి దిగి ఆకట్టుకుంది. అయితే ఇదే ఫామ్‌ను మెగా టోర్నీలోనూ కొనసాగిస్తే తప్పకుండా టైటిల్ గెలిచే అవకాశాలు ఉన్నాయని సౌథీ అభిప్రాయపడ్డాడు. ట్రెంట్ బౌల్ట్, లాకీఫెర్గూసన్ గాయం కారణంగా ఈ మెగాటోర్నీకి దూరమ్యారు. ఈ పరిస్థితుల్లో విల్ ఒరూర్కె, జాకబ్ డఫీ, నాథన్ స్మిత్, మాట్ హెన్రీ వంటి పేసర్లపై న్యూజిలాండ్ ఆశ లు పెట్టుకుందని సౌథీ తెలిపారు. 'ఇప్పుడు ఈ యు వ ఆటగాళ్లపైబాధ్యత ఉంది. ఈ టోర్నమెంట్లలో భాగ ంగా ఉండడం చాలా ముఖ్యం. వారి ప్రదప్రర్శనపై నేను నమ్మకంగా ఉన్నాను అని సౌథీ తెలిపారు. అలా గే.. జట్టులో సీనియర్, జూనియర్ ఆటగాళ్లతో నిండిఉందని వ్యాఖ్యానించారు. న్యూజిలాండ్ ఎప్పుడూ ఐసిసి ఈవెంట్లలో పటిష్టంగా ఉంటుందన్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందే భారత్‌కు అవమానం



ఐసీసీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఈ ఏడాది పాకిస్థాన్ వేదికగా జరుగనుంది. అయితే పాకిస్థాన్‌లో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తే.. తాము పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని భారత జట్టు తేల్చి చెప్పేసింది. దీంతో భారత్ ఆడే మ్యాచ్‌లు అన్ని దుబాయ్ వేదికగా నిర్వహిస్తామని ఐసీసీ ప్రకటించింది. కాగా, ఈ టోర్నమెంట్‌కి ముందే భారత్‌కు తీవ్ర అవమానం ఎదురైంది. ఛాంపియన్స్ ట్రోఫీకి మరో రెండు రోజులే ఉన్న తరుణంలో కరాచీ స్టేడియంలో వివాదాస్పద ఘటన చోటు చేసుకుంది. ఈ స్టేడియంలో అన్ని దేశాల జాతీయ పతకాలు ప్రదర్శించగా.. అందులో భారత పతాకం మాత్రం లేకుండా పోయింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈ స్టేడియం వేదికగా దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, ఇంగ్లండ్ మ్యాచులు జరుగనున్నాయి. అయితే టోర్నీలో పాల్గొనే అన్ని దేశాల జాతీయ పతాకాలు ప్రదర్శించాల్సిన చోట.. భారత జెండా లేకపోవడం విమర్శలకు దారి తీసింది. అసలు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పిసిబి) ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకుందో కారణాలు తెలియలేదు. కానీ, ఈ వీడియో చూస్తున్న నెటిజన్లు మాత్రం పిసిబిపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని మండిపడుతున్నారు. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ప్రారంభం అవుతుండగా.. ఫిబ్రవరి 23న దాయాదులు భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరుగనుంది.

# చిరు దేవుడులాంటి వారు



బాలీవుడ్ హాట్ బ్యూటీ ఊర్వశి రౌతేలా.. నటసింహం బాలయ్య దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో వచ్చిన డాకు మహారాజ్ సినిమాలో 'దబిడి దిబిడి' సాంగ్‌తో మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించింది. అయితే, ఈ బ్యూటీ తాజాగా మెగాస్టార్ చిరంజీవిపై చేసిన కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. చిరంజీవి గురించి మాట్లాడుతూ ఊర్వశి రౌతేలా పొగడ్తల వర్షం కురిపించింది. చిరు తనకు దేవుడి లాంటి వారని ఆమె అన్నారు. తన తల్లి కాలికి ఫ్రాక్చర్ అయ్యి, నొప్పితో బాధపడుతున్నారని మెగాస్టార్‌కు చెప్పగా, ఆయన వెంటనే వైద్యులతో మాట్లాడి తన తల్లికి మెరుగైన వైద్యం అందేలా చేశారని ఊర్వశి రౌతేలా చెప్పుకొచ్చింది. ఊర్వశి రౌతేలా ఇంకా మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి అలా చెప్పడం కారణంగానే తన అమ్మకు సర్జరీ బాగా జరిగిందని, ఆమె తన సమస్య నుంచి పూర్తిగా కోలుకుందని, ఇప్పుడు తన తల్లికి ఎలాంటి సమస్య లేదని ఊర్వశి వెల్లడించింది. అలాగే మెగాస్టార్ చిరంజీవికి తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని కామెంట్స్ చేసింది. ప్రస్తుతం ఊర్వశి రౌతేలా చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# లవ్ ఎంటర్‌టైనర్ 'కాలగమనం'



పిపిఆర్ ఫిలిమ్స్ పతాకంపై రాజా బిరుదుల, లావణ్య రామారావు, చినబాబు ప్రధాన పాత్రధారులుగా సుధాకర్ బుర్రి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్, యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "కాల గమనం'. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు, హరిహర వీరమల్లు నిర్మాత ఏయం రత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిలిం ఛాం బర్ సెక్రటరీ మోహన్ గౌడ్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏయం రత్నం మాట్లాడుతూ.. 'ఈ సినిమా టైటిల్ కాలగమనం ఇప్పటి పరిస్థితు లు అనుగుణంగా ఉన్నట్టుంది. ఈ సినిమా సక్సెస్ అయ్యి నిర్మాతకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను'అని అన్నారు. చిత్ర దర్శక నిర్మాత సుధాకర్ బుర్రి మాట్లా డుతూ 'లెజెండరీ ప్రొడ్యూసర్ ఏయం రత్నం గారు మా పోస్టర్‌ను ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సక్సెస్ ఫుల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆయన చేతులు మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరగటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి. మార్చి చివరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం' అని తెలిపారు. హీరో రాజా మాట్లాడుతూ.. 'నేను ఈ చిత్రంలో నటించినందుకు గర్వపడుతున్నాను. ఈ చిత్రం తప్పకుండా నాకు ఓ ల్యాండ్ మార్క్ అవుతుందని ఆశిస్తున్నాను'అని పేర్కొన్నారు.

# సంపద కరిగిపోతోంది...ఒక్క రోజే అదానీ

## సంపద 2.73 బిలియన్ డాలర్లు ఆవిరి




**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షాలు, సంకాల నిర్ణయాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు విలవిలాడుతున్న సంగతి తెలిసిందే. భారత్ దళాల్ స్ట్రీట్ కూడా వరుసగా 8 సెషన్లు పాతాళం వైపు పరుగులు తీస్తోంది. కోట్లాది మంది చిన్న మదుపర్ల సొమ్మును విదేశీ సంస్థాగత మదుపర్లు కొల్లగొట్టకుపోయారు. స్టాక్ మార్కెట్లు వరుస పతనాల ఫలితంగా బిలియనీర్ల నికర ఆస్తుల విలువ సైతం తగ్గిపోయింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో 23వ స్థానానికి పడిపోయారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల సూచిక ప్రకారం ఆయన నికర ఆస్తుల విలువ ఈ నెల 14న (శుక్రవారం) ఒక్క రోజే 2.73 బిలియన్ డాలర్ల మేర పడిపోయింది. మన కరెన్సీలో చెప్పాలంటే దాని విలువ రూ.23,660,495,500. ఇప్పుడాయన నికర ఆస్తుల విలువ 66.1 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది గౌతమ్ అదానీ నికర ఆస్తుల విలువ 12.6 బిలియన్ డాలర్లు తగ్గింది. ఈ నేపథ్యంలో ఇప్పుడాయన ఆసియా సంపన్నుల జాబితాలో మూడో స్థానానికి దిగజారే అవకాశం ఉంది. రిలయన్స్ ఇండిస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీ నికర ఆస్తుల విలువ కూడా ఈ ఏడాది 4.55 బిలియన్ డాలర్లు తగ్గింది. ప్రపంచ సంపన్నుల జాబితాలో ఆయన 17వ స్థానంలో ఉన్నారు. ఆయన నికర ఆస్తుల విలువ ప్రస్తుతం 86.1 బిలియన్ డాలర్లు. హెచ్‌సిఎల్‌కు చెందిన శివ్ నాడర్ ఈ సంవత్సరం 4.14 బిలియన్ డాలర్లు కోల్పోయారు. షాపూర్‌జీ మిస్త్రీ 2.18 బిలియన్ డాలర్లు, అజిమ్ ప్రేమ్‌జీ 188 మిలియన్ డాలర్లు, సావిత్రి జిందాల్ 5.20 బిలియన్ డాలర్లు, సన్ ఫార్మాకు చెందిన దిలీప్ సంఘ్వీ 3.40 బిలియన్ డాలర్లు కోల్పోయారు. ప్రపంచంలో నికర ఆస్తుల విలువను భారీగా కోల్పోయిన వారి జాబితాలో ఎలన్ మస్క్ మొదటి స్థానంలో నిలిచారు. ఆదాయ సముపార్జనలో మార్క్ జూకర్‌బర్గ్ ప్రథమ స్థానంలో ఉన్నారు. ప్రపంచంలో అత్యంత సంపన్నుడైన మస్క్ ఈ ఏడాది 34.1 బిలియన్ డాలర్ల నికర విలువను కోల్పోయారు. దీంతో ఇప్పుడాయన ఆస్తుల నికర విలువ 398 బిలియన్ డాలర్లకు తగ్గింది. మరోవైపు ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా వేదికల సీఈఓ మార్క్ జూకర్‌బర్గ్ నికర ఆస్తుల విలువ ఈ సంవత్సరం 52 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ప్రపంచ సంపన్నుల జాబితాలో 259 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన రెండో స్థానంలో నిలిచారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు..



పసిడి పరుగులు ఆగట్లేదు. ఊహించిన దానికంటే వేగంగా పరిగెడుతోంది. ఇటీవల తొలిసారి 89 వేల రూపాయల మార్కు తాకి, ఆల్ టైమ్ హైని టచ్ చేసింది గోల్డ్.. నేను మాత్రం తక్కువ తిన్నానా అన్నట్లు వెండి కూడా పరుగులు తీస్తోంది. వాస్తవానికి గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి.. ధర తగ్గడం పదుల్లో ఉంటే.. పెరగడం మాత్రం వందల్లో ఉంటోంది.. అయితే.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, పరిస్థితుల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. తాజాగా గోల్డ్ రేటు స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర తగ్గింది. సోమవారం (17 ఫిబ్రవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.78,890, 24 క్యారెట్ల బంగారం ధర రూ.86,060 గా ఉంది. వెండి కిలో ధర రూ. 100,400 గా ఉంది. 10గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.78,890, 24 క్యారెట్ల ధర రూ.86,060 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.78,890, 24 క్యారెట్ల ధర రూ.86,060 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,040, 24 క్యారెట్ల ధర రూ.86,210 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.78,890, 24 క్యారెట్ల ధర రూ.86,060 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.78,890, 24 క్యారెట్లు రూ.86,060 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.78,890, 24 క్యారెట్ల ధర రూ.86,060 గా ఉంది.

# బజాజ్ కన్స్యూమర్ చేతికి విశాల్ పర్సనల్ కేర్

హైదరాబాద్‌కు చెందిన ఎఫ్‌ఎంసీజీ సంస్థ విశాల్ పర్సనల్ కేర్‌లో 100 శాతం వాటాలను రూ.120 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు బజాజ్ కన్స్యూమర్ కేర్ ప్రకటించింది. రెండు విడతల్లో ఈ వాటాలను కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. తొలుత 49 శాతం వాటా, అనంతరం మిగిలిన 51 శాతం వాటాను దక్కించుకోనున్నట్లు తెలిపింది. 1991లో కార్యకలాపాలు ప్రారంభించిన విశాల్ పర్సనల్ కేర్‌కు ఉన్న విస్తృత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా దక్షిణాది మార్కెట్లో తమ ఉత్పత్తులను మరింత చేరువ చేసే అవకాశం లభించనుందని బజాజ్ కన్స్యూమర్ కేర్ ఎండీ జైదీప్ నంది తెలిపారు. అలాగే, విశాల్ పర్సనల్ కేర్‌కు చెందిన హెయిర్ అండ్ స్కిన్ కేర్ ఉత్పత్తుల బ్రాండ్ 'బంజారాస'ను ఉత్తరాది మార్కెట్‌కు పరిచయం చేయనున్నట్లు ఆయన చెప్పారు. కాగా, బజాజ్ కన్స్యూమర్ కేర్ ఫ్లాగ్‌షిప్ బ్రాండ్‌గా బజాజ్ ఆల్మండ్ డ్రాప్స్ ఉంది. అలాగే ఫేషియల్ కిట్స్, హెర్బల్ పౌడర్స్, అలోవేరా జెల్స్, షాంపూలు, హెయిర్‌కేర్ పౌడర్స్ సహా పలు రకాల ఉత్పత్తులను విక్రయిస్తోంది.

# షాహిద్‌తో ఉన్న ఈ చిన్నారి గుర్తుందా..?

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ సినిమాలతో కంటే సోషల్ మీడియాతోనే ఎక్కుగా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. హీరోయిన్స్ ఫోటోలను నెటిజన్స్ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తెగ షేర్ చేస్తూ ఉంటారు. సందర్భం ఏదైనా సరే ఆ హీరోల ఫోటోలు, లేదా హీరోయిన్స్ ఫోటోలు నెట్టింట దర్శనమిస్తూ ఉంటాయి. తాజా ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పై ఫోటోలో షాహిద్ కపూర్ తో ఉన్న నటి ఎవరో గుర్తుపట్టారా.? ఆమెకు తెలుగులో విపరీతమైన క్రేజ్ ఉంది. అంతే కాదు నార్త్ లోనూ ఈ భామను ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. 12 ఏళ్ల వయసులోనే స్టార్ హీరోయిన్ రేంజ్ ను అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టరా.? పెద్ద కష్టమేమీ కాదు. పై ఫోటోలో స్కూల్ డ్రస్ లో క్యూట్ గా ఉన్న ఆ చిన్నది. ఇప్పుడు కుర్రాళ్లను కవ్విస్తున్న హాట్ బ్యూటీ. చేసింది తక్కువ సినిమాలే కానీ తన నటనతో మెప్పించింది. అలాగే విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసి.. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. ఆమె మరెవరో కాదు క్రేజీ భామ అవికా గోర్. చిన్నారి పెళ్లికూతురు సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దగుమ్మ. ఈ సీరియల్ తో తెలుగు, హిందీ భాషల్లో అభిమానులను సొంతం చేసుకుంది. ఆతర్వాత టీనేజ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఉయ్యాలా జంపాల సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన క్యూట్ పర్ఫామెన్స్ తో ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకోలేకపోతుంది.

# సరికొత్త రూపంలో కొత్త వ్యాగన్ ఆర్..




దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇప్పుడు తన కొత్త తరం వ్యాగన్ ఆర్‌పై పని చేస్తోంది. ఇది త్వరలో మార్కెట్లోకి విడుదల కానుంది. ఈ సంవత్సరం ఆటో ఎక్స్‌పో 2025లో ఫ్లెక్స్ ఫ్యూయల్ (ఇథనాల్)తో నడిచే కొత్త వ్యాగన్ ఆర్‌ని మారుతి ఆవిష్కరించింది. మీడియా నివేదికల ప్రకారం.. కంపెనీ ఈసారి హైబ్రిడ్, ఫ్లెక్స్ ఇంధనంతో తదుపరి తరం వ్యాగన్ ఆర్‌ను మార్కెట్లోకి విడుదల చేయనుంది. ఇది కంపెనీ మొట్టమొదటి ఫ్లెక్స్ ఇంధన కారు అని నివేదికలు చెబుతున్నాయి. ఇది మాత్రమే కాదు ఈ కారు ఢిల్లీలోని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ ఇథనాల్ టెక్నాలజీ ఎగ్జిబిషన్‌లో కూడా ప్రదర్శించారు. మారుతీ ఫ్లెక్స్ ఫ్యూయెల్ వ్యాగన్ ఆర్ దేశంలో స్థానికంగా తయారవుతుంది. ఇది ముడి చమురు దిగుమతులను తగ్గించి, పచ్చని వాతావరణాన్ని పెంపొందిస్తుంది. ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడల్ ఏదైనా 20%, 85% ఇథనాల్-పెట్రోల్ ఇంధనంపై నడవనుంది. ఫ్లెక్స్ ఇంధనంతో పాటు కంపెనీ ఈ కారును హైబ్రిడ్ వెర్షన్‌లో కూడా తీసుకురానుంది. అందిన సమాచారం ప్రకారం.. కొత్త వ్యాగన్ ఆర్‌లో కొత్త ఇంజన్ ఇవ్వవచ్చు. దీనితో పాటు హైబ్రిడ్ టెక్నాలజీని కూడా ఇందులోకి తీసుకురావచ్చు. సుజుకి దీనిని హైబ్రిడ్ టెక్నాలజీతో జపాన్‌లో పరిచయం చేయనుంది. ఇందులో 0.66 లీటర్ సామర్థ్యం గల హైబ్రిడ్ ఇంజన్ అందించనున్నారు. దీనితో వజు ట్రాన్స్‌మిషన్ అందించబడుతుంది. ఇది కాకుండా కొత్త వ్యాగన్ ఆర్ డిజైన్ కూడా అప్‌డేట్ కానుంది. ఈ కారణంగా వ్యాగన్ దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కారు. ఇప్పుడు ఇది చాలా సరసమైనదిగా ఉండబోతోంది. కొత్త వ్యాగన్ ఆర్ భారతదేశంలో ఎప్పుడు లాంచ్ చేయబడుతుందనే దానిపై ఇంకా సమాచారం రాలేదు. అయితే ఈ ఏడాది మార్చి తర్వాత కంపెనీ ఈ వాహనాన్ని విడుదల చేయగలదని తెలుస్తోంది. ఈ సంవత్సరం మారుతి సుజుకి తన మొదటి జువని లాంచ్ చేస్తుందని, ఆ తర్వాత ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడల్‌ను కూడా లాంచ్ చేయవచ్చని సమాచారం. రాబోయే కాలంలో కంపెనీ బయోగ్యాస్ కార్లపై కూడా దృష్టి సారించనుంది.

# బంగారం నిల్వల్లోనూ ఆ దేశానిదే పై

## చేయి భారత్ స్థానం ఎంతంటే



భారతీయులకు బంగారానికి విడదీయలేని బంధం ఉంది. ప్రపంచంలో భారతీయులు వినియోగించినంత బంగారాన్ని మరే దేశస్థులూ వాడరేమో. పుట్టిన పిల్లల దగ్గరినుంచి.. పెళ్లీడుకొచ్చిన ఆడపిల్ల వరకు బంగారం లేనిదే ఏ ఒక్క శుభకార్యాన్ని చేయరు. బంగారాన్ని సాక్షాత్తూ లక్ష్మీ దేవితో పోలుస్తారు. ఏటా టన్నుల కొద్దీ భారత్ కు బంగారం దిగుమతి అవుతుంటుంది. దేశం ఆర్థికంగా కుదేలైనా, మరేదైనా పెను సవాలు ఎదుర్కోవలసి వచ్చినా ఈ బంగారం నిల్వలే కాపాడతాయని ప్రభుత్వాలు కూడా నమ్ముతాయి. అందుకే భారత్ ఇటీవల ఏకంగా 100 టన్నుల బంగారాన్నిఇండియాకు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. బంగారాన్ని పెట్టుబడిగా పెట్టి లాభాలు గడించేవారు కొందరైతే.. దీనిని ప్రెస్టేజ్ ఇష్యూగా భావించేవారు మరికొందరు. బంగారం ధరలు రూ. 80 వేలు దాటేసినా కొనుగోళ్లు మాత్రం ఆగడం లేదు. అంతలా మన దేశంలో గోల్డ్ కి డిమాండ్ ఉంది. కానీ, షాకింగ్ విషయం ఏమిటంటే బంగారం నిల్వలు అధికంగా ఉన్న దేశాల్లో భారత్ 7వ స్థానంలో ఉంది. గోల్డ నిల్వల్లో కూడా అగ్రరాజ్యమే టాప్ లో నిలిచింది. 2024, సెప్టెంబర్ నాటికి అమెరికా వద్ద మొత్తం 8,133.5 టన్నుల బంగారం నిల్వ ఉంది. అంతేకాదు ప్రతి ఏటా ఈ నిల్వలను పెంచుకుంటూనే ఉంది. ఇలా పెద్ద మొత్తంలో బంగారం నిల్వ చేసి మరింత తిరుగులేని శక్తిగా అమెరికా రాజ్యం ఎదిగే ప్రయత్నం చేస్తోంది. ఆ తర్వాత రెండో స్థానంలో జర్మనీ ఉంది. ప్రస్తుతం జర్మనీ వద్ద మొత్తంగా 3,351.53 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఇక మూడో స్థానానికి వస్తే ఇటలీ ఉంది. ఇటలీ వద్ద ప్రస్తుత లెక్కల ప్రకారం 2,451.84 టన్నుల బంగారం ఉన్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఆ తర్వాత నాలుగో స్థానంలో ఫ్రాన్స్ ఉండగా.. ఆ దేశ రిజర్వ్ బ్యాంక్ వద్ద మొత్తం 2,436.94 టన్నుల బంగారం ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయి. ఆ తర్వాతి స్థానంలో చైనా.. 2,264.63 టన్నులను స్టోర్ చేసుకుంది. స్విట్జర్లాండ్ 1,039.94.. తైవాన్, చైనా.. 422.69 టన్నులు, పోలాండ్.. 419.70 టన్నులు బంగారాన్ని నిల్వ చేసుకున్నాయి. ఏడో స్థానంలో ఉన్న భారత్ 853.63 టన్నుల బంగారంతో మధ్యస్థంగా ఉంది. చైనాలోని హునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పింగ్జియాంగ్ కౌంటీలో దాదాపు 78 బిలియన్ యూరోలు విలువైన ఒక ముఖ్యమైన బంగారు గనిని గుర్తించారు. ఈ గనిలో సుమారు 1,000 టన్నుల బంగారం ఉంటుందని అంచనా వేస్తున్నారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే చైనా బంగారు పరిశ్రమతో ప్రపంచ మైనింగ్ రంగం ఓ మైలు రాయిగా మారుతుంది. చైనాలోని వాంగులో బయటపడిన ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. ఈ స్థాయి నిల్వ సాధ్యమైతే హునాన్ ప్రావిన్స్ ప్రపంచ బంగారు మార్కెట్లో ప్రధాన పాత్రధారిగా ఎదగవచ్చు . ఈ ఆవిష్కరణకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలు మైనింగ్ కార్యకలాపాలకు మించి విస్తరించి ఉన్నాయి మైనింగ్, శుద్ధి, రవాణా, అనుబంధ పరిశ్రమలలో వేలాది కొత్త ఉద్యోగాల సృష్టి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రూ.లక్ష కోట్లు వెనక్కి




భారత స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలిపోతున్నాయి. ఈ నెలలో గడిచిన రెండు వారాల్లో ఎఫ్‌పీఐలు నికరంగా రూ.21,272 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. గత నెలలో ఏకంగా రూ.78,027 కోట్లు తరలిపోయా యి. అంటే, ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పీఐలు దాదాపు రూ.లక్ష కోట్ల (రూ.99,299 కోట్లు) పెట్టుబడులను తరలించేశారు. అమెరికా సుంకాల వడ్డింపులతో అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితి పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. మరోవైపు డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరాశపరచడం, రూపాయి క్షీణత మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక డాలర్ మరింత బలపడింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ కాస్త తగ్గుముఖం పడితే ఎఫ్‌పీఐలు మళ్లీ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్టమెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. అయితే బాండ్ మార్కెట్లో మాత్రం ఎఫ్‌పీఐలు తమ పెట్టుబడులను కొనసాగించారు. గత రెండు వారాల్లో దాదాపు రూ.1,500 కోట్లకు పైగా ఇన్వెస్ట్ చేశారు.